జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :306 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 11 జూలై 2025






# టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..

## కొత్త సంస్కరణలు తీసుకొస్తాం

కొత్తచెరువు: పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నా. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి. విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్‌కు అభినందనలు. ఎవరినైనా మర్చిపోతాం కానీ, టీచర్లను మరచిపోలేం. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది. పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి. విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉటుంది. నేను మహిళా పక్షపాతిని.. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. మగ, ఆడ బిడ్డలను సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మీ పిల్లలని ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. మీ పిల్లల చదువు బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్‌తో గిన్నిస్ రికార్డు నెలకొల్పాం. విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ తెచ్చాం. పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొడితే తల్లిదండ్రులకు వెంటనే తెలిసిపోతుంది. పిల్లలకు మంచి యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు. టీచర్లు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలి.




## తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్




## తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

### 8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు

# రాష్ట్రంలో జనగణనకు

## రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా

### 2027 మార్చి1 నుంచి జనగణన పక్రియకు ఉత్తర్వులు జారీ


అమరావతి: రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన పక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం (ఈ:షసశ ఏ÷ఎష) నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన పక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల పక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన పక్రియ ప్రారంభమవుతుంది.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి

మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్




## స్కూలు బస్సులో మంటలు

### విద్యార్థులకు తప్పిన ముప్పు



# కల్లులో ఆల్ప్రాజోలం..

## పలు దుకాణాల లైసెన్స్ రద్దు

హైదరాబాద్: నగరంలోని కూకట్‌పల్లి పరిధిలో జరిగిన కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఐదు బృందాలుగా ఏర్పడి వివిధ కల్లు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి.. నారాయణగూడలోని ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించారు. కొన్ని దుకాణాల్లో ఆల్ప్రాజోలం మత్తుమందును కలిపి కల్లు కల్తీ చేసినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేసినట్లు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

## కల్తీ కల్లు ఘటనలో

### బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

హైదరాబాద్: హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.




## చైనాలో అధికార మార్పిడి తప్పదా

కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్

జిన్‌పింగ్‌ను తప్పించేపనిలో కమ్యూనిస్టులు

ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ




## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## బ్రిడ్జి దుర్ఘటనలో

### 15కుపెరిగిన మృతుల సంఖ్య

గాంధీనగర్: ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాతన వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.


## చైనాలో అధికార మార్పిడి తప్పదా

బీజింగ్:చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు-పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి.

# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

**హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం**

**రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు**



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

# స్కూలు బస్సులో మంటలు

### విద్యార్థులకు తప్పిన ముప్పు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు- సమాచారం.

## తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్



అమరావతి: అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్ధూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను మూడు గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర



హైదరాబాద్: తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

**సిఐడి విచారణలో వెలుగుచూసిన అవినీతి**

హైదరాబాద్: హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది.

# జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్ఠికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.



ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.



ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.


స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.



సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే









# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు ఆడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొడిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టి పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..



వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.



# తిన్నా షుగర్ పెరగదు..!



దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ – 5 కప్పులు, బియ్యం – 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు – 6

పిస్తా పొడి – 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ – 1/4 స్పూన్, బాదం పప్పులు – 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 – 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి – కప్పున్నర, ఓట్స్ – కప్పు, ఖర్జూరాలు – 20, పాలు – 1/4 కప్పు, నెయ్యి – టేబుల్ స్పూన్, యాలకుల పొడి – 1 టీస్పూన్, తెల్ల నువ్వులు – 1/4 కప్పు, కొబ్బరి పొడి – 1/4 కప్పు, తేనె– 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు – 1 కప్పు, గోధుమ పిండి – 1/2 కప్పు, సేమియా – 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ – 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ – 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి –1/4 స్పూన్, ఉప్పు – చిటికెడు, బేకింగ్ పౌడర్ – 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ – 2 చిటికెలు, వెన్న – 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ – 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు – 1 కప్పు, నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్, నీళ్లు – 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచరల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది. ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౦% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది

# ఘనంగా మెగా టీచర్స్ కార్యక్రమం:

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ళ :- గురువారం నాడు స్థానిక కేజీబీవీ పాఠశాల యందు ప్రిన్సిపల్ జ్యోతి మేడం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.డి. సారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పి.డి. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నేడు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశము నిర్వహిస్తున్నారని సుమారు 49వేల 500 పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము విద్యార్థుల అభివృద్ధి, భవిష్యత్తు కొరకు వేదిక కాగలదని తెలిపారు. పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకునేందుకు పేటీఎం హర్షించదగ్గ విషయం అన్నారు .ఈ కార్యక్రమం వలన విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్యన ఒక బంధం ఏర్పడుతుందని తెలిపారు తదనంతరము ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప మాట్లాడారు. పిల్లలు ఎలా చదువుతున్నారు ఎక్కడ వెనకబడి ఉన్నారు ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే విషయం గురించి తెలుసు కోవడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశము ఒక వేదిక అని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం కింద కేజీబీవీ పాఠశాలలో అనేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కంటి వెలుగు కార్యక్రమము పోషకాహార లోపం రక్తహీనత పరిసరాల పరిశుభ్రత మెనెస్ట్రల్ హైజిన్, మరియు యుక్త వయసులో వచ్చే మార్పులను గురించి ప్రతి గురువారము స్కూల్ హెల్త్ డే నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి బిడ్డకు ఫలితాలను మెరుగుపరచడానికి ఈ సమావేశము ఒక వేదిక అవుతుందని తెలిపారు. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడే అవకాశం కలిగినందుకు ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు మరియు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది గురువు అంటే అంధకారము నుండి జ్ఞానమార్గం వైపు మార్గం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నేడు గురు పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లో కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు రఫీ సహకారంతో విద్యార్థులు గురువు అక్షర క్రమంలో కూర్చుని వందనం వందనం గురువుకు వందనం, గురుదేవోభవ, ఆచార్యదేవోభవ, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో గురువుభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ జ్ఞాన దాత గురువు స్ఫూర్తిదాత నేటి సమాజంలో గురువుల యొక్క అనగా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది గురువు అంటే అంధకారము నుండి జ్ఞానమార్గం వైపు మార్గం చూపే వాడే గురువు మానవ జీవితాన్ని మనుగడకు మూలాధారం గురువు చీకటి నుండి వెలుతురును చూపే వాడే గురువు పురాణ కాలంలో నుండి నేటి కాలం వరకు గురువులు శిష్యులను బంగారు భవిష్యత్తు కోసం ఉజ్వల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాటుపడుతూ సమాజానికి మంచి పౌరులను అందిస్తూ సంస్కారవంతమైన సమాజాన్ని మార్గం చూపడంలో గురువుల పాత్ర కీలకమైనది వ్యాసమహర్షి జయంతిని పురస్కరించుకొని గురు పౌర్ణమి రోజు పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి పూజించి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకోవడం మన భారతీయ సంస్కృతిలో పూర

# గురువు లేకపోతే అంతా చీకటే.!

ఉదయం న్యూస్



గురువులేనివాడు అంధుడితో సమానం అనే నానుడి ఉంది.. వ్యక్తికి తొలి గురువు అమ్మే, కానీ గురువు మాత్రం రెండో తల్లి. మనిషి రెండు సార్లు జన్మిస్తాడని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తల్లిదండ్రుల కలయికతో తొలిసారి... విశ్వసనీయమైన గురువును అంగీకరించడం ద్వారా రెండోసారి జన్మిస్తాడు. గాయత్రి మాత సహకారంతో వేద విజ్ఞానం, వ్యక్తిత్వం అలవరుచుకోవడంలో గురువు తండ్రి పాత్రను పోషిస్తాడు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయి. గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటిలోనే మనిషి కూరుకుపోతాడు. ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తి కూడా. ఉపనిషత్తులలో కఠోపనిషత్తుకు విశిష్ట స్థానం ఉన్నది. ఇది హృదయోపాసన ద్వారా ముక్తిని సాధించే విద్యను ప్రవచించింది. దీనిలో మృత్యువే గురువు. ఇది మృత్యుంజయ విద్యను ఉపదేశించింది. శంకరాచార్యులు భాష్యం రాసిన పది ఉపనిషత్తులతో ఇది కూడా ఒకటి. వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రయాణం చేసి దానికి సంబంధించిన అనుభవం పొందుతాడు. మార్గంలో సూచనలు లేకపోతే ప్రయాణం దారి తప్పే అవకాశాలు ఎక్కువ. జ్ఞాన బోధ వల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుంది. అది గురువు వల్లే సాధ్యం. అస్పష్టమైన ఆలోచనలుండే వ్యక్తి పొగమం చులాంటి వాడు. పొగమంచులో ప్రయాణం, అంధుడి ప్రయాణం లాంటిది. గురువు సమాచారం అందించి, మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడు.గురువులు, పరమ గురువులు లేరని కొందరు వాదిస్తారు. తన గురించి తెలుసుకోవాలనే తపించువారికి గురువు దర్శనమిస్తాడు. ప్రతి సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాడు. తన చుట్టూ చేరిన శిష్యులకు వారి నిజ స్వరూపాన్ని గుర్తుచేసి, అమరులని, వెలుగు స్వరూపులని ఎవరికి వారు అనుభవం ద్వారా తెలుసుకొనేటట్టు మార్గదర్శకత్వం చేస్తాడు. గురువు తన సాన్నిధ్యం శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుంది. అది అయస్కాంతం వద్ద ఇనుప ముక్కలో కలిగిన మార్పు లాంటిది. మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైంది. యోగశాస్త్రం ప్రకారం 'సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికీ గురువు. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం'.గురువు అనే తత్త్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుంది. పూర్వ కాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడు. ఇక్కడ గురువు చెప్పిన పనిని, ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలి. కాని నేటి తరంలో శిష్యులకు స్వతంత్రం ఎక్కువైంది. వేదకాలంలో

గురువులను

శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంత వరకూ శిష్యుడు గురువు సంరక్షణలో ఉండేవాడు. గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో పురోగమించేవాడు .లోకానికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మామూలు రోజులలో కన్నా గురు పూర్ణిమ నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయిరెట్లు ఎక్కువగా లభిస్తాయి. అందుకే ఈ రోజు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారని నమ్ముతారు.

# పాలిటెక్నిక్ పరిస్థితి బాగోలేదు.

ఉదయం న్యూస్ వనపర్తి. వేలకోట్లు తెస్తినంటివి ఎమ్మెల్యే . మేము పాలిటెక్నిక్ కోసం పోరాడి తెచ్చిన 22 కోట్లు తేలేకపోతిరా? ఎమ్మెల్యే . పాలిటెక్నిక్ పరిస్థితి బాగోలేదు. విద్యార్థుల మనోగతాన్ని గౌరవించండి ఎమ్మెల్యే గారు... అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి.



గత నాలుగు సంవత్సరాలుగా రాజా బంగ్లా కోసం పోరాడి అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ప్రభుత్వం చే తెప్పించిన జీవో 22 కోట్లు మంజూరు టెండర్ పూర్తయి పనులు అయ్యే క్రమంలో ప్రభుత్వం మారి నూతన ఎమ్మెల్యే గారు జీవో మార్చి 22 కోర్టు తెచ్చి పనులు ప్రారంభిస్తారు అన్నారు కానీ ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. దాంతో విద్యార్థులుకు హాస్టల్ లేక బయట ఉంటున్నారు వారికి వారం అవుతుంది. దానితో విద్యార్థుల సంఖ్య తగ్గి రాష్ట్రంలో రెండో కాలేజ్ గా ఉన్న వనపర్తి పాలిటెక్ని కళాశాల పరిస్థితి దారుణంగా పడిపోయింది. అలాగే 60 లక్షలు వెచ్చించి బాగుచేసిన హాస్టల్ను బీసీ హాస్టల్ కి ఇవ్వడం కూడా అన్యాయమే. బీసీ హాస్టల్ బిల్డింగ్ కట్టలేరా? కనుక వెంటనే వనపర్తికి తలమానికంగా ఉన్న రాజు బంగ్లాను రక్షించి పాలిటెక్నికల్ కళాశాలకు పూర్వవైభవం తేవాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే వెంటనే రాజా ప్రసాదం కాపాడాలని లేనిచో ప్రజా ఉద్యమం మొదలవుతుందని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి,కురుమూర్తి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే వేడుకలు

ఉదయం న్యూస్ శిరివెళ్ల



అంబరాన్ని తాకిన సంబరాలు ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు సిరివెళ్ల సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షురాలు తహేర అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ అండ్ టీచర్స్ డే వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు సమాజాన్ని ఉద్దేశించి పాడిన పాటలు సైబర్ క్రైమ్ గురించి వివరించిన సూచనలు దేశ భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్లో అంగరంగ వైభవంగా జరిగిన టీచర్స్ అండ్ పేరెంట్స్ డే వేడుకలకు తాసిల్దార్ విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా గుడి లాంటిబడిని అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తుల అందరిదని సరస్వతీ నిలయంలో విద్యను అభ్యసించే ప్రతి చిన్నారికి విలువలతో కూడిన విద్యాభ్యాసాన్ని అందించడం తమ బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు తెలిపారు పలువురు ప్రముఖులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందించిన ఉపన్యాసం చిన్నారుల్లో స్ఫూర్తినింపాయి తాసిల్దార్ మరియు ఎస్ఎంసి చైర్మన్ తహేరా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు విలువైన పచ్చని మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు బాల బాలికలకు అతిథులకు ఆతిథ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ముఖ్య అతిధులు ప్రముఖులు అబు బాకర్ సిద్ధిక్ బి ఎండి రఫీ గౌండ యూనిస్ భాస, ఇబ్రహీం ఖాన్, షరీఫ్ ఖాన్, ఇతర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమవుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవుతున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి.

# ప్రభుత్వ పథకాలు ,అందినవా? సమస్యలు ఉంటే చెప్పండి!

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

స్వాగత సత్కారాలతో బ్రహ్మరథం పట్టిన మహిళలు



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు నియోజవర్గం అట్లూరు మండలంలోని, వేములూరు పంచాయతీలో దుత్త పాపాయి పల్లె గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కడప జిల్లా టిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, రాచపల్లి గంగాధర్ రెడ్డిని వెంటపెట్టుకొని,ఇల్లు ఇల్లు తిరిగి, మీకు ప్రభుత్వ పథకాలు ఎంతవరకు వచ్చినవి, ఇంకా రావాల్సిన వాటి గురించి అడిగి తెలుసుకుని, మీ గ్రామానికి కానీ, మీ కుటుంబానికి గాని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురమ్మని ఆయన గ్రామస్తులను అడిగారు. వివరాలను ఆయన పక్కనే ఉన్న, గ్రామ నికి చెందిన రాచపల్లి గంగాధర్ రెడ్డి ఈ సమస్యలు గుర్తుచేసుకొని నా దృష్టికి తీసుకు రావలసినదిగా ఆయనను ఆజ్ఞాపించడం జరిగింది. గ్రామం కలయదిరిగిన అనంతరం, గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే, మా పార్టీ నాయకుల ద్వారా, మా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, లేదా నాకు వ్యక్తిగతంగా తెలియపరచాలని, ఆయన ప్రజలకు ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనకు, రోజా పూలతో స్వాగతం పలికి, బూడిద గుమ్మడికాయ, ఎర్ర నీళ్లు దిష్టి తీసే, బాణాసంచాతో స్వాగతం పలకడం, గ్రామస్తుల ప్రతి ఒక్కరూ, శాలువా కప్పి మాలవేసి అభినందించడం జరిగింది. ఆయనను రోజా పూలతో స్వాగతం పలకడం ఒక ప్రత్యేక ఆకర్షణాన్ని ఆవరించింది. దీనికి గ్రామ రథం పట్టి, ఆయనకు ఆనందోత్సవాలు, స్వాగతాలు,తెలియజేశారు. ఆయన వెంట, మండలానికి చెందిన, రెడ్డయ్య, గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, మద్దిక పుల్లారెడ్డి, సుర గంగిరెడ్డి, సూరారెడ్డి, పొన్నపల్లి శ్రీను, అంతేకాక మండలానికి చెందిన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్

**కడప( బ్రహ్మంగారి మఠం) ఉదయం ప్రతినిధి**



నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు సూచించారు. గురువారం ఉదయం స్థానిక శ్రీ అరుణాచల హాస్పిటల్, శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ లో పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షల శిబిరాలను జిల్లా ఎస్.పి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి శ్రీ. హరీష్ కుమార్ గుప్తా, ఐ.పీ.ఎస్., గారి ఆదేశాల మేరకు, కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్, శ్రీ.కోయ ప్రవీణ్, ఐ.పీ.ఎస్., గారి సూచనలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో సిబ్బందికి గుండె, లివర్, కిడ్నీ, బి.పి, షుగర్, ఇతర అనేక రకాల వ్యాధులకు సంబంధించిన 20 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల పాటు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా ఎస్.పి గారు తెలిపారు. నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులకు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చు. ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న సిబ్బంది తమ విధులను మరింత సమర్థవంతంగా, ఉత్సాహంగా నిర్వర్తించగలరన్నారు.పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్పీ గారు అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. కేవలం సిబ్బంది ఆరోగ్యం మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే సిబ్బంది మనశ్శాంతిగా విధులు నిర్వర్తించగలరని గుర్తుచేశారు. క్రమం తప్పకుండా బి.పి, బ్లడ్ షుగర్, గుండె, కిడ్నీ సంబంధిత పరీక్షలు చేయించుకోవాలన్నారు.

జిల్లాలో పోలీసులకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న ఆసుపత్రుల వివరములు:

1. శ్రీ అరుణాచల హాస్పిటల్స్, కడప.
2. శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్, కడప.
3. శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్, ప్రొద్దుటూరు.

కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ బి.రమణయ్య గారు, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, అరుణాచల హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు ఆర్.నిరంజన్ రెడ్డి, ఏ.ఓ కోటిరెడ్డి, శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ సి.ఈ.ఓ శరత్ బాబు, మేనేజర్ హరినాధ్, కడప వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైలరెడ్డి, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్స్ మాధవీలత, ఏప్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం లో "స్వామి"వారి మాస కళ్యాణ మహెూత్సవం:

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**




లోక ప్రసిద్ధిగాంచిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠం నందు శ్రీవారి భక్తుల కోరిక మేరకు ప్రతిమాసము (నెలలో) శుద్ధ ద్వాదశి రోజున శ్రీమాతా గోవిందమాంబా సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మాస కల్యాణ మహెూత్సవములను నిర్వహించుటకు శ్రీ స్వామివారి అనుజ్ఞ అయివున్నదని దేవాలయం ఫిట్పర్సన్ శంకర్ బాలాజి, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారిలు తెలియజేశారు. తొలి మాసకల్యాణ మహెూత్సవ కార్యక్రమమును శ్రీ స్వామి వారి కుటుంబ సభ్యులు,ఉభయ దాతలు మరియు శ్రీస్వామివారి భక్తులచే శ్రీ విశ్వావసు నామసంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి బుధవారము తేది 06-08-2025 ఆదయం గం౹౹ 09.00 ల నుండి నిర్వహించబడునన్నారు. కావున ఈ లోకకళ్యాణ,విశ్వశాంత్యర్థము నిర్వహించబడుచున్న ఈ మాస కల్యాణ కార్యక్రమ మహెూత్సవములలో భక్తాదులెల్లరు పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవిచేశారు.తదుపరి ప్రతి మాసములో శుద్ధ ద్వాదశి రోజున శ్రీ స్వామివారి మాస కల్యాణ మహెూత్సవ కార్యక్రమములు నిర్వహించబడునన్నారు.ఈ కల్యాణ మహెూత్సవములో శాశ్వత ఉభయదాతలుగా చేరుటకు రూ? 1,00,000/-లు (ఒక లక్ష రూపాయలు) నిర్ణయించడము జరిగిందన్నారు.కావున భగవత్ భక్తాదులు శాశ్వత ఉభయ దాతలుగా చేరి స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నామన్నారు.శ్రీ స్వామి వారి కల్యాణ మహెూత్సవములో పాల్గోనదలచిన దంపతులు రూ? 2,116 /-లు చెల్లించి ముందుగా మీ పేర్లు నమోదు చేసుకొనగలరని వారు పిలుపునిచ్చారు,పాల్గొన్న దంపతులకు శేషవస్త్రం బహుకరణ, లడ్డు ప్రసాద వినియోగము అందజేస్తామన్నారు,కల్యాణ సమయములో చదివింపులు సమర్పించిన వారికి తలంబ్రాల అక్షతలు అందించబడునన్నారు.ముఖ్యంగా శాశ్వత ఉభయ దాతలుగా చేరదలచినవారు నేరుగా గాని (లేదా) క్రింద కనబరచిన మఠము అకౌంట్ నెంబర్లు నందు ధనమును డిపాజిట్ చేసి మఠము వారికి తెలిపి అచ్చు రశీదును పొందవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జరిగిన గురు పౌర్ణమి మహెూత్సవాలు

**తరలివచ్చిన శిష్యబృందం, భక్తులు .**

**అభయ సాయిబాబా గుడి దగ్గర భక్తుల సందడి**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఆషాఢ మాసంలోని గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సందర్శించి గురువుల యొక్క ఆశీర్వాదం అందుకోవాలని తపనతో ఆ గురువుల శిష్య బృందం భక్తులు బ్రహ్మంగారి మఠానికి పెద్ద ఎత్తున ఆంధ్ర రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక ,తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అనంతరం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అటు తరువాత దివంగత మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి సమాధి చెంతకు చేరి ఆయన సమాధిపై పూలమాలలతో అలంకరించి నమస్కరించారు. అక్కడే కూర్చుని ధ్యానం చేశారు. తర్వాత దివంగత మఠాధిపతి కుమారుడైన వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి ఆయన చిన్న భార్య కుమారుడైన గోవిందస్వామిలు ఆయన నివాసంలో వేరువేరుగా ఉండగా వారిని కలిసి దక్షిణ తాంబూలాలు అందజేసి వారికి పూలమాలలు వేసి వారిలో దివంగత మఠాధిపతి తమ గురువును చూసుకున్నామని పలువురు శిష్య బృందం భక్తులు పేర్కొనడం విశేషం. గురు పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున శిష్య బృందం, భక్తులు ,ప్రజలు తరలి వస్తారని తెలుసుకున్న మఠం నిర్వాహకులు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరచారులు అలాగే కర్ణాటక కు చెందిన దివంగత మఠాధిపతి శిష్యుడు మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి దంపతులు కలసి గురు పౌర్ణమి సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు దగ్గరుండి అన్నప్రసాదాలను వడ్డించారు. బ్రహ్మంగారిమఠం విచ్చేసిన భక్తాదులకు ఎటువంటి అవరోధాలు కలగకుండా బ్రహ్మంగారి దర్శనం కోసం అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. అలాగే ఈశ్వరి దేవి మఠంలో కూడా గురు పౌర్ణమి మహెూత్సవాల ను ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివకుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు బ్రహ్మంగారి దర్శనానంతరం ఈశ్వరి దేవి అమ్మవారి ని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇటు వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధికి అటు ఈశ్వరి మహాదేవి జీవ సమాధికి గురువారం ఉదయాన్నే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అలాగే బ్రహ్మంగారిమఠంలో వెలసిన అభయ సాయిబాబా గుడికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి సాయిబాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం .ఈ కార్యక్రమం దివంగత హెడ్మాస్టర్ శ్రీయపు రెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి రమణమ్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ను చేయగా శ్రీయపు రెడ్డి బలరాం రెడ్డి పర్యవేక్షణలో సాయిబాబాకు ఉదయాన్నే ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం స్వామివారికి హారతి నిచ్చి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .అలాగే శ్రీశ్రీశ్రీ అవధూత నరసింహస్వామి ఆశ్రమంలో కూడా గురు పౌర్ణమి మహెూత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు .పార్వతమ్మ ముందుండి స్వామి వారి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విధంగా గురుపూజ మహెూత్సవాలు పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో అనేకచోట్ల పెద్ద ఎత్తున నిర్వహించడంతో ప్రజలు భక్తులు వారి శిష్య బృందం పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయా దేవాలయాలలో స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా వారికి గురువు ఉపదేశం ఇచ్చిన గురువులను స్మరించుకుంటూ పెద్ద ఎత్తున ధ్యానం చేయడం విశేషం. బ్రహ్మంగారిమఠంలో ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గురువు శిష్యునికి ఉపదేశం ఇవ్వడం పట్ల ఉండవలసిన తీసుకోవలసిన అంశాల పట్ల పలువురు ఉపన్యసించారు .ఈ సందర్భంగా వ్యాస మహర్షి గురించి గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరికి ఎంతైనా అవసరం ఉందని వారు తెలిపారు. దేవాలయాలకు వెళ్లడం కంటే ఆశ్రమాలకు వెళ్లి ఆయా ఆశ్రమాలలో ఉండే గురువులను సందర్శించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని భక్తులు అటువైపు మరలాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు .ప్రజలు భక్తులు ఎంతసేపటికి దేవాలయానికి వెళ్లి నాకు అది కావాలి, నాకు సొమ్ము కావాలి, నాకు ధనం కావాలి. నేను పెద్ద కోటీశ్వరుని కావాలి. అని కోరుకుంటారే కానీ నేను ఈ జన్మలో ఏం చేశాను. నేను చేసిన పుణ్యం ఎంత ,పాపం ఎంత మేము ఏమైనా దానధర్మాలు చేశామా అని ఆలోచన చేసేవారు చాలా తక్కువ మోతాదులో ఉన్నారని పేర్కొనడం విశేషం. ఏది ఏమైనా ఈ గురుపూజోత్సవానికి తరలివచ్చిన శిష్య బృందానికి, భక్తులకు ,ప్రజలకు ఆయా దేవాలయాల నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కె.సి.కెనాల్ కు నీరు విడుదల చేయకపోవడం రైతు వ్యతిరేక చర్య.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కె.సి కెనాల్ కాలువలు రిపేర్లు చేయలేదని సాకుగా చూపి కె.సి కెనాల్ కు నీరు విడుదల చేయకపోవడం రైతు వ్యతిరేక చర్య అని వైయస్సార్ సిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యంవెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖాజీపేట మండలం దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో గురువారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ... జూన్, జూలైలో శ్రీశైలం జలాశయంలో నీరు వస్తుందని తెలిసి ఇప్పటి వరకు కాలువలు ఎందుకు రిపేర్లు చేయలేదని ఇది కూటమి ప్రభుత్వ వైపల్యం కాదా? అని ఆయన నిలదీశారు. శ్రీశైలంలో 882 అడుగుల నీరు ఉన్నప్పటికీ, గేట్లు ఎత్తి నాగార్జునసాగర్ కు నీరు వదులుతున్నప్పటికీ,శ్రీశైలం నిండుకుండలా ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు ద్వారా వెలుగోడు, గోరుకల్లు, నిప్పుల వాగుకు నీరు వదిలినప్పటికీ కాలువల రిపేర్లు పేరుతో జూలై రెండవ వారంలో అడుగు పెట్టినప్పటికీ కే.సి కి నీరు విడుదల చెయ్యకపోవడం ఏమిటని? ఆయన సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అన్నిటిలో ముందస్తు చర్యలు తీసుకుంటామని, సమీక్షలు నిర్వహిస్తామని చెప్పుకుంటున్నారు.ఇదేనా ముందస్తు చర్యలంటూ ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తక్షణం కాలువలు రిపేర్లు చేసి కె.సి కాలువకు నీరు వదలక పోతే రైతాంగ ఉద్యమం తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

# జగన్-కేసీఆర్ స్నేహం తెలంగాణను ముంచింది:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ల తెరచాటు స్నేహమే తెలంగాణను జల వివాదాల్లోకి నెట్టిందని వ్యాఖ్యానించారు. వారిద్దరి మధ్య ఎలాంటి స్నేహం ఉన్నా తెలంగాణకు మేలు చేసేలా ఉండాలని కానీ, తీవ్రంగా నష్టపరిచేలా వ్యవహరించారని అన్నారు. అదే తెలంగాణ సమాజానికి మరణ శాసనం రాసిందన్నారు. ఈ అధికారం కేసీఆర్‌కు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. గతంలోనే జల వివాదాల పై బలమైన గళం వినిపించి ఉంటే.. ఇప్పుడు ఈ కష్టాలు వచ్చి ఉండేవి కావని రేవంత్ రెడ్డి చెప్పారు.

ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దీనికి ముందు కృష్ణా జలాల విషయంలో ఏపీ, తెలంగాణ వాటాలు, ఇతరత్రా సమస్యలు, ఏపీ ఏవిధంగా వ్యవహరిస్తోందన్న విషయాలపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు వివరించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. బేసిన్లు లేవు భేషజాలు లేవని కేసీఆర్ అన్నారు. గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చన్నారు. అప్పటి ఏపీ సీఎం జగన్‌తో చేతులు కలిపి, తెలంగాణ గొంతు కోశాడు అని వ్యాఖ్యానించారు.

రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి జల వాలాల నుంచి హైదరాబాద్ నీటి వాటాను వేరు చేయాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరించారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కుపోగా మిగిలిన జలాలను మాత్రమే రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉందని. ఈ చిన్న విషయాన్ని విస్మరించి తెలంగాణ సమాజాన్ని కేసీఆర్ ముంచేశారని దుయ్యబట్టారు. తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన నీటిని..ముందుగా ఏపీకి తరలించేలా వ్యవహరించారని, ఆ తర్వాత.. తెలంగాణ వాడుకునేలా చేశారని.. దీనివల్ల తెలంగాణ ఎంత నష్టపోయిందో ఇప్పుడు తెలుస్తోంది. మీరు మీరు రాసుకోండి పూసుకోండి. కానీ, తెలంగాణ సమాజాన్ని ఇబ్బంది పెట్టే హక్కు నీకెవరిచ్చారు అని రేవంత్ రెడ్డి నిలదీశారు.

# తెర్నేకల్ గ్రామంలో ఘనంగా మెగా పేరెంట్స్ డే :

గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్

**ఉదయం న్యూస్ :దేవనకొండ జులై 10**



మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం లో అన్నీ 8 పాఠశాల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యంపిపి మెయిన్ స్కూల్, బిసి స్కూల్ బెల్లదొడ్డి పుల్లాపురం పాఠశాల లలో, ప్రయివేట్ స్కూల్స్ శ్రీలక్ష్మి, ఆర్వీఆర్, వివేకానంద, ఘనంగా మెగా పేరెంట్స్ డే జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను క్రమశిక్షణ లో పెంచాలి అని, మన పిల్లలు పాఠశాల లో చదివే టప్పుడు వాళ్ళు ఎలా నడుచుకుంటున్నారు, ఎలా చదువుతున్నారు, ఇంటి దగ్గర హెూమ్ వర్క్ చేస్తున్నారా లేదా అని, మధ్య మధ్యలో పిల్లల చదువులు గురించి ఉపాధ్యాయులతో చర్చించలి అని తద్వారా మన పిల్లల భవిష్యత్ కి బాటలు వేసుకోవాలి అని కొనియాడారు, ప్రభుత్వం నుండి చాలా పథకాలు, పిల్లల తల్లి దండ్రులకు, పిల్లలకు, మధ్యాహం భోజనం, పుస్తకాలు,

యూనిఫామ్ దుస్తులు, బూట్లు ఇలా ప్రభుత్వం నుండి ఉచితంగా ఇస్తున్నారు, అదేవిదంగా ప్రయివేటు పాఠశాల కు దీటు గా ప్రభుత్వం పాఠశాలాలు ఉన్నాయాని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జయరాం నాయక్,బీసి హాస్టల్ వార్డన్ మాదప్ప, ఎస్సి బాలికల వార్డెన్ పద్మ, పాఠశాల కమిటీ చైర్మన్ వీరేష్ మాజీ సర్పంచ్ రాజన్న, సత్య రాజు, వెంకప్ప,, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గున్నారు

# చర్చకు రమ్మంటే సీఎం తోకముడిచి పారిపోయాడు: కవిత

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**

చర్చకు రమ్మంటే సీఎం తోకముడిచి పారిపోయాడు కవితసీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి జిల్లా విస్తృత సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రంకెలు వేస్తున్నారు. చర్చకు రమ్మంటే సీఎం తోకముడిచి పారిపోయాడు. మీతో చర్చకు మేం సిద్ధం ఐసీసీ సికి,మహిళలందరం కలిసి వస్తాం. ఆడబిడ్డలకు ఇస్తామన్న నెలకు రూ. 2,500, తులం బంగారం, పింఛన్లు పెంపుపై చర్చిద్దాంఅని సవాల్ విసిరారు.




# కొలిమిగుండ్లలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు...

**కొలిమిగుండ్ల జులై 10 ఉదయం న్యూస్**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం నాడు పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి నాయకులు కార్యకర్తలు కలిసి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలను వారి తల్లిదండ్రుల అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే 13 వేల రూపాయలు వేశారని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న నలుగురు విద్యార్థులు ఉన్నా కూడా వారికి తల్లికి వందనం పేరుతో 13 వేల రూపాయలను అందజేసిందని అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే సాధ్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజులలో త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, తోట అమర్నాథరెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, సూరపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, లోకనాథ్ రెడ్డి, సురేష్ నాయుడు, నిమ్మకాయల దస్తగిరి, ఎర్రగుడి రాజగోపాల్, గొంగటి హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, యాతం సత్యనారాయణరెడ్డి, నంద్యాల ప్రసాద్, రామ్మోహన్ నాయక్, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బొట్టు స్వామి, టైలర్ వెంకట్రాముడు, మందా విజయ్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిన్ను ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలి: హరీశ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నిన్ను ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలి హరీశ్

కేసీఆర్‌ను 100 కొరడా దెబ్బలు కొట్టాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ స్పందించారు. ఈ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ నీటి హక్కులు తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలంటూ పేర్కొన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై మండలిలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్ వనపర్తి**



10/07/25 గురువారం వనపర్తి పట్టణంలోని వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీఅధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన %ఖణ=% నగర్, భసవన్నగడ్డ 31 వ వార్డు 32 వార్డులలో టిఆర్ఎస్ పార్టీ వార్డు పర్యటన సందర్భంగా పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి జన్మదిన సందర్భంగా పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గంధం పరంజ్యోతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సోషల్ మీడియా అధ్యక్షులు నందిమల్ల అశోక్ మాట్లాడుతూ పార్టీలో అంకితభావంతో పని చేస్తూపార్టీ నాయకులకుఅందుబాటులో ఉంటూ పార్టీలో ఉన్న అందరికీ సమాచారం ఇస్తూ అందరితో కలిసి మెలిసి పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడుతున్న బి, ఆర్, ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్ చేసిన నేరానికి 100 కొరడా దెబ్బలు కొట్టాలి: సీఎం రేవంత్



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై హాట్ కామెంట్స్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహం సీమాంధ్ర నేతలు చేసిన దానికంటే వెయ్యి రెట్లు ఎక్కువ అని విమర్శించారు.
కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ చేసిన నేరానికి 1000 కొరడా దెబ్బలు కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రోళ్లకు పాలెగాడిలా కేసీఆర్ మారరా?ఈ విషయం చర్చిద్దామంటే సభకు రారన్నారు. ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పీపీటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవంటూ గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు సలహా ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించిందే కేసీఆర్. కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు.

## తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఉదయం న్యూస్ వనపర్తి**



ది.10.07.2025 హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.రాయల నాగేశ్వరరావు గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి కావడంతో తుమ్మల నాగేశ్వరరావు గారు ఆయన్ను శాలువా తో ఘనంగా సన్మానించారు..ఇచ్చిన పదవికి రాయల నాగేశ్వరరావు న్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. గిడ్డంగుల సంస్థ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న రాయల నాగేశ్వరరావు ను తుమ్మల నాగేశ్వరరావు గారు ఈసందర్భంగా అభినందించారు..

## మెగా పేరెంట్స్ డే సందర్భంగా హనువాల్ గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులతో టీడీపీ యువ నాయకుడు భూపాల్ చౌదరి సంభాషణ



కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)

గురువారం:-ఆదోని నియోజకవర్గానికి చెందిన హనువాల్ గ్రామంలోని జెడ్పీ హై స్కూల్లో మెగా పేరెంట్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు భూపాల్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యే మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం. కష్టపడితే ఏదైనా సాధ్యమే. మన గ్రామాల నుంచే డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు రావాలి" అని ప్రోత్సహించారు.అలాగే, తల్లిదండ్రులకు మంచి విద్యను అందించడంలో భాగస్వాములై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరుణ్ హై స్కూల్ నందు ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### పులకించిన ఆటల పోటీలు
### వన్నెతెచ్చిన ముగ్గుల పోటీలు

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న వాటిలో పిటిఎం 2.0 కార్యక్రమం ఒకటి. అందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని వరుణ్ హై స్కూల్ నందు కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అబ్జర్వర్ అగ్రికల్చర్ అధికారి సాయికుమార్ అధ్యక్షతన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం వైభవపేతంగా జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అటు విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు ఒకరికి ఒకరు పోటీలు పడి ముగ్గులు వేసి ఎవరికివారు తీసుపోని విదంగా ముగ్గులపై రంగులద్ది పిటిఎం2.0 వచ్చేలాగా కొందరు వేయగా, మరికొందరేమో గురువారం గురు పౌర్ణమి కాబట్టి గురుపౌర్ణమి వచ్చేలాగా ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు. అలాగే మ్యూజికల్ చైర్స్ ఆటలో మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందంగా కుర్చీలాట ఆడారు. అదేవిధంగా పురుషులు కూడా వారి కేటాయించిన పోటీలలో విజయవంతంగా పాల్గొన్నారు. అయితే గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కన్న బిడ్డల చేత మల్లెపూలతో పాదాలను అలంకరించి తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయగా ఆ బిడ్డలను ఆ కన్న తల్లులు అక్షింతలు వేసి ఆశీర్వదించి దీవించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వెంకటరమణారెడ్డి, అబ్జర్వర్ సాయికుమార్ తల్లిదండ్రులు కలసి మాట్లాడుతూ ఈరోజు పిటిఎం 2.0 కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగిందని ప్రతి విద్యార్థిలో మార్పు రావాలి అంటే మా వంతు బాధ్యత కూడా ఉండాలని తల్లిదండ్రులు పేర్కొనటం విశేషం. అదేవిధంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థిని విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నడవడిక వచ్చి మంచి మార్గంలో నడిచేందుకుగాను అదేవిధంగా చదువులోనూ ముందడుగు వేసేందుకు మంచి పద్ధతులు నేర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం లేచి పాఠశాలకు వెళ్లే ముందుగా తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయడం అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో చాలా చురుకుగా పాల్గొన్నారని ఆయన కితాబ్ ఇచ్చారు. ఈ పోటీలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం తమకు ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ ,విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరఫున బహుమతులను ప్రధానం చేశారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టును తమ తల్లి ,తండ్రికి గుర్తుగా నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పిలుపునివ్వడంతో వారు కూడా అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, ఓబుళపతి, రామచంద్రారెడ్డి, నాగార్జున ,కళ్యాణి సుభాషిని, భారతి, సౌజన్య సునీత, బాలసుబ్బయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన పిటీఎం 2.0: మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కేజీబీవీఎస్ ఆర్సీఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాల తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆటల పోటీలను ఏర్పాటు చేసి తద్వారా గెలిచినటువంటి వారికి బహుమతులను ప్రధానం చేశారు కాగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సి వీరనారాయణరెడ్డి పాల్గొనగా బాలికల పాఠశాలలో మండల

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహులు వెల్లటూరు సాంబశివారెడ్డి పూజా సేవలు పాల్గొనగా రేకలకుంట ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు యువ నాయకుడు కాణాల మల్లికార్జునెడ్డి తదితరులు పాల్గొనగా మిగతా అన్ని పాఠశాలలో ఆయా పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలు ఇతర సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్జర్వర్లు ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.

# జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక తనికీలు నిర్వహించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



తీగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. డ్యూటీ డాక్టర్ లేరని ఆరా తియ్యగా వట్టిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు కు వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోగులకు వైద్యం అందించడం డాక్టర్ ముఖ్యమైన విధి అని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు రోజు 9 గంటలకే ఆసుపత్రిలో ఉంటూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వైద్యం విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, లోపల అన్ని పరికరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్ వెరిఫై చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని సదుపాయాలు పిఎచ్సి లో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ కలెక్షన్ లేదని తెలుపగా విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలికంగా కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు తెలిపారు. తరచూ పిహెచ్సి ని మండల అధికారులు పర్యటించి రోగులకు అందించే సేవలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్ సీ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో చెట్లపొదులు తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు.
తీగుల్ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంట చేయడంలో ఆలస్యం, వాటర్ వృధాగా పోయిన పట్టించుకోవట్లేదని వంట సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం రోజు వంట చేయట్లేదని ప్రిన్సిపల్ వంట సిబ్బందిపై కంప్లైంట్ చేయగా మెనూ ప్రకారం వండకపోతే విధుల్లో నుండి తొలగించాలని నిర్లక్ష పనులు సమాధానాలు తెలిపితే ఉపేక్షించేది లేదని ప్రిన్సిపల్ కి తెలిపారు. ఎంపీడీవో రోజు మానిటరింగ్ చెయ్యాలని ఈ రోజు మెనూ పాటించట్లేదని స్కూల్ రిజిస్టర్ లో రాసి ఆ రిపోర్ట్ ను డిఈఓ కీ పంపించాలని తెలిపారు.
తీగుల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం పెట్టట్లేదని ప్రిన్సిపల్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల పట్ల సహృదయ భావంతో వెలగాలని తన సొంత పిల్లల్లాగా చూసుకోవాలని తెలిపారు. నాలుగో తరగతిలో ఏకలవ్య పాఠం గూర్చి పిల్లలను పలు ప్రశ్నలు అడిగారు. గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని చదవాలని సబ్జెక్టును అర్థం చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ లో మెనూ పాటించట్లేదని రిపోర్టు రాయాలని ఎంపీడీవోకు సూచించారు. 21 సంవత్సరాల నుండి టీచర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బాల్ రెడ్డి ఇంకను పాఠశాలలో బోధిస్తున్నందుకు భావితరాలకు మీరు ఒక ఆదర్శమని వారిని అభినందించారు.
తిగుల్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం-1 నీ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు భోజనం అందించాలని ఆయాకు తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. పిల్లలను ప్రేమగా చూడాలని పూర్వ ప్రాథమిక పాఠశాల లో అందించాల్సిన పాటలు, చాట్స్ ఇలా అన్ని యాక్టివిటీస్ పిల్లలతో చేయించాలని టీచర్ కి తెలిపారు.
కలెక్టర్ వెంట తహసిల్దార్ నిర్మల,
ఎంపీడీవో రామిరెడ్డి, పోలీసు మరియు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న అక్షరశ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

### ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ గారికి వినతి పత్రం అందజేసిన %BDSF - PDSU% నాయకులు బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్, పి.డి.ఎస్.యు జిల్లా సహాయకార్యదర్శి కె.సోమశేఖర్

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




గురువారం:-ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అక్రమంగా ఫీజులు వసూలు చేయడంతోపాటు ఇంటర్మీడియట్ పుస్తకాల పేర్లతో విద్యా వ్యాపారం చేస్తున్న అక్షరశ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ ,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు.గురువారంనాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిరా గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (బి.డి.ఎస్.ఎఫ్)రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని అక్షర శ్రీ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూళ్లు చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కోర్సుల ద్వారా నీట్, జెఈఈ మెయిన్స్, జిప్మర్ పుస్తకాల పేర్లతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు .ప్రధానంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను ,విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి ఇంటర్మీడియట్ పుస్తకాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో అక్రమంగా వేలాది రూపాయలను పుస్తకాల రూపంలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ కోర్సు కు వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఆదోని పట్టణంలో మరికొన్ని జూనియర్ కళాశాలలో రేకుల షెడ్ల కింద విద్యను బోధిస్తూ లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దన్నుకుంటున్నారని, కళాశాల విద్యార్థులకు ఆట స్థలాలు లేవని, కళాశాలలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. జిల్లాలోని ఆర్ఐఓ గారు నిద్రావస్థలో ఉండడం వలన ప్రైవేట్ కార్పొరేటర్ జూనియర్ కళాశాలలు అక్షరాలతో లక్షల వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు .కావున ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు తక్షణమే స్పందించి అక్షర శ్రీ జూనియర్ కళాశాలపై తనిఖీలు నిర్వహించాలని, పుస్తకాల రూపంలో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని,కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అంతేకాకుండా ఆదోని పట్టణంలో ఉన్న మరి కొన్ని జూనియర్ కళాశాలలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని , ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీటలి

## పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్

## భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదు

### జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, జులై 10:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు.

పాడేరు మండలం గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సర్వశిక్షాభియాన్ ఏర్పాటు చేసిన మెగా పి టి ఎమ్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మీయ కలయిక సమావేశం జిల్లాలో 2900 పాఠశాలలో కార్యక్రమం జరిగిందన్నారు. పాఠశాలలో వసతులు సమాకూర్చడంతో పాటు విద్యాప్రమాణాల స్థాయి ఎలా ఉందో ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందని, జిల్లాలో తల్లికి వందనం సంబంధించి ఎంత మంది పిల్లలు ఉన్న తల్లులకు తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,52,013 మంది తల్లులు ఉండగా 1,56,182 మంది పిల్లలకి గాను తల్లుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో రూ.20కోట్ల, 30లక్షల, 6,600 జామచేయడం జరిగిందన్నారు. ఈరోజు కార్యక్రమానికి సుమారు 95 శాతం తల్లిదండ్రులు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

జిల్లాలో 80% మంది పిల్లలు రెసిడెన్సియల్ లో ఉంటున్నారని, జిల్లా పిల్లలు క్రమశిక్షణతో ఉంటారన్నారు. యోగాంధ్రాకి హాజరై క్రమశిక్షణ తో పాల్గొని జిల్లాకి మంచి పేరు తెచ్చారని అభినందనలు తెలిపారు. పిల్లల భవిషత్ తీర్చిదిదెది ఉపాధ్యాయలదే అన్నారు. విద్యా శాఖ మంత్రివర్యులు విద్యాభివృద్ధికి ఎన్ని పథకాలు అందజేసినా చాలదని గుర్తించి, మెగా పేరెంట్స్ మీటింగ్ మంచి ఫలితాలు ఇస్తుందని గుర్తించి గౌరవ విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ గారు ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. పిల్లలో ఉన్న సృజనత్మకత గుర్తించాలాన్నారు. ఉపాధ్యాయులు ఏజన్స్ ప్రాంతంలో కష్టపడి విద్యను అందజేస్తున్నారన్నారు. మన ప్రాంత అభివృద్ధికి చదువే కీలకమన్నారు. ఈ సంవత్సరం 30వేల ఎకరాలు కాఫి మొక్కలు పెంపకానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిషత్ లో అనారోగ్యంతో పిల్లలు మృత్యువాత పడకూడదని సకాలంలో వైద్యం అందించేలా ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. నాటు వైద్యనికి, పసర మందులు వాడకూడదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.

కార్యక్రమంలో ముందుగా పిల్లలతల్లి తండ్రులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు అందిస్తున్న ప్రోగ్రస్ రిపోర్ట్ చూస్తున్నారా, పిల్లలకు ఎ సబ్జక్ట్ ఎలా చేదువుతున్నారు అన్న అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం సొమ్ము పడిందా అని తల్లులతో ఆరాతీశారు. ప్రభుత్వ అందిస్తున్న సొమ్మును సుకన్య సమృద్ధి యోజనలో పొదుపు చేసుకోవాలన్నారు. అలాగే స్కూల్ యూనిఫామ్ లో లేని పిల్లలను గుర్తించి ఎందుకు యూనిఫామ్ ఇవ్వలేదు అని ట్రైబుల్ వెల్ఫర్ ఉపసంచాలకులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడి ఆరాతీసి వెంటనే యూనిఫామ్ అందించేలా చేర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లులకు పాద పూజ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పిల్లలు తయారు చేసిన క్రాఫ్ట్ ఐటమ్స్ తిలకించారు. 70వేలు గ్రీన్ పాస్ పోర్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మొక్కలు అందజేసిన పాస్ పోర్ట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్ధార్ మాట్లాడుతూ బాలికలే ఎక్కువ శాతం ఎన్రోల్ అవుతున్నారన్నారు. పిల్లలు మీ అభివృద్ధికి అవసరం అందుకు పిల్లలని స్కూల్ పంపాల్సిన భాద్యత తల్లిదండ్రులదె, నెలకి ఒక సారి పాఠశాలలకి తల్లిదండ్రులు వచ్చి పిల్లల చదువు తదితర అంశాలపై ఆరా తీయడమే కాకుండా మీ పిల్లకి అభిరుచిని గుర్తించి వారి అభ్యున్నతికి మార్గదర్శులు కావాలన్నారు. మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున ఇటువంటి మహోత్తర కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై దృష్టి సారించింది. పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. శారీరక మానసిక అభివృద్ధికి కావలసిన ఆహారాన్ని అందజేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం కాస్మోటిక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మంచి స్థాయికి వెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పథకాలు అందజేస్తుందన్నారు. యోగా ఆవశ్యకతను తెలిపారు. సంకల్పం ఉంటే ఎవరైనా ఏదైనా చేయగలరు అన్నారు. మానసిక వత్తిడి తగ్గించుకోవడానికి యోగ అవసరం అన్నారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లుకు ఐదుగురి బలి?

## మరో 31 మందికి అస్వస్థత నిమ్స్‌లో చికిత్స

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఏడుగురు నిందితుల అరెస్ట్‌బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి జూపల్లికల్లులో రసాయనాల కల్తీయే కారణమని అనుమానం

హైదరాబాద్‌లో కల్తీ కల్లు తీవ్ర విషాదాన్ని నింపింది. కల్తీ చేసిన కల్లు తాగి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో 31 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. నగరంలోని ఇంద్రానగర్, భాగ్యనగర్ ప్రాంతాల్లోని కల్లు దుకాణాల్లో ఈ నెల 5, 6 తేదీల్లో కల్లు తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు.వాంతులు, విరేచనాలు,తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డారు.పరిస్థితి విషమించడంతో వారిని నగరంలోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం బాధితులందరినీ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో చాకలి బొజ్జయ్య, స్వరూప, సీతారాం, మౌనిక,మెట్ల నారాయణ,ఉన్నారు.

ఈ ఘటనపై పోలీసులు,ఆబ్కారీ శాఖ అధికారులు వేగంగా స్పందించారు.

# మోదీ రికార్డు 17 విదేశీ పార్లమెంట్లలో ప్రసంగం:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



మోదీ రికార్డు 17 విదేశీ పార్లమెంట్లలో ప్రసంగం

ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో మాట్లాడిన భారత ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించారు. తాజాగా ఘనా, ట్రినిడాడ్, నమీబియా పార్లమెంట్లలో మాట్లాడారు. గతంలో ఆస్ట్రేలియా, ఫిజీ,భూటాన్, నేపాల్, బ్రిటన్, శ్రీలంక, మంగోలియా, అఫ్గానిస్తాన్, మారిషస్ పార్లమెంట్లలో ప్రసంగించారు. 2016, 2023లో అమెరికా కాంగ్రెస్‌లో ఆ తర్వాత ఉగాండా, మాల్దీవులు, గయానాలో ప్రసంగించి మోదీ రికార్డు సృష్టించారు.

# మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి:

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువు పాత్ర అత్యంత విశిష్టమైంది.

మార్గమే గురువు...గురువే మార్గం.గురుపౌర్ణమి శుభాకాంక్షలు.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గురుపౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన పాఠశాల గురువునాగులపల్లి. సీతారామారావు ని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో కలసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి పాదనమస్కారం చేసి గురుఅశీర్వాదం తీసుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యాబుద్ధులు,సంస్కారాన్ని,ఉన్నతవిలువలతో కూడిన జీవిత పాఠాలు నేర్పించి సమాజానికి మార్గదర్శకంగా నిలిపేది గురువులు అని కొనియాడారు.

# కోదుమురులి గ్రామం వరకు ఉన్న రహదారి నాలుగు వరుసల రహదారి, సెంట్రల్ లైటింగ్ మార్చేందుకు రూ 27 కోట్లు మంజూరు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఖమ్మం నగరం ముస్తాఫా నగర్ నుండి చింతకాని మండలం కోదుమురులి గ్రామం వరకు ఉన్న రహదారి నాలుగు వరుసల రహదారి, సెంట్రల్ లైటింగ్ మార్చేందుకు రూ 27 కోట్లు మంజూరుజయహో భట్టి విక్రమార్క ఒకప్పుడు మధిర అంటే అభివృద్ధికి ఆమడ దూరం లో వున్నా గ్రామం, మధిర అంటే ఎక్కడ ఉంది అని అనే వారు. తెలంగాణ ఏర్పడ్డగా రాష్ట్ర శివారు ప్రాంతం కావటం వలన గత పాలకులు అభివృద్ధి ని నిర్లక్ష్యం చేసి, దోచుకొని తిన్నారు... కానీ నేడు మధిర పరిస్థితి మారి పోయింది రాష్ట్ర, జాతీయ స్థాయిలో మధిర పేరు చిరస్థాయి గా నిలబడుతుంది,గత 50 సంవత్సరాలు గా అభివృద్ధి కి నోచుకోని నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. ఇది కదా అయ్యా మాకు కావాల్సింది.... మెట్రో సిటీ లకు దీటుగా మధిరను అభివృద్ధి చేస్తున్న నీకు జయ నిరంజనాలు పలుకుతుంది మధిర ప్రజానీకం మధిర గడ్డ భట్టి అడ్డా అని నిరూపిస్తున్న నీకు జయహో భట్టి విక్రమార్క జైయహో

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రగతి

**రాయచోటి, జూలై 10: (ఉదయం ప్రతినిధి)**



పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యా ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము 2.0 కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాల వైపు అడుగులు వేసినప్పుడు సహవాసం అభ్యాసం మధ్య బంధం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల అభ్యాసం, ప్రవర్తనల గురించి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. తెలుగుదేశం నాయకులు పూర్వ విద్యార్థి నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ పేద పిల్లల విద్యాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, బ్యాగు, బూట్లు ఉచితంగా సకాలంలో అందించబడ్డాయన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో బూత్ తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నది. తల్లిదండ్రులను తరగతి గదులలో మొదట సమావేశపరచి విద్యా ప్రగతి గురించి చర్చించారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. మొత్తం 147 మంది తల్లిదండ్రులతో నేటి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం విజయవంతంగా నిర్వహించబడినదని ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం కింద మొత్తం 206 మొక్కలు విద్యార్థులు నాటారన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎన్ఎం ఖాజాబీ పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం చేసిన వంటలన్నీ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ రెడ్డి రాణి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏఎస్ఐ బాదుల్లా,దాతలు,తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న అధ్యాపక బృందం నాయకులు

# నిరద్యోగ సమస్య పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన మానవతారాయ్

**ఉదయం న్యూస్ వనపర్తి**



తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,7404,%GPO% లను జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేయాలని,%OPS% లను %JPS% లుగా క్రమబద్ధీకరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బుధవారం సాయంత్రం పూలే ప్రజాభవన్ లో జరిగిన కృష్ణా నదీజలాల అక్రమ తరలింపు మరియు కాళేశ్వరం లో జరిగన అక్రమాల పై జరిగిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముగిసి అనంతరం ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రాన్ని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ కోటూరి మానవతారాయ్ సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్ రేవంత్ రెడ్డి గారి వెంట టిపిసిసి మీడియా ఛైర్మన్ సామ రామ్ మోహన్ రెడ్డి ఉన్నారు.

# రాయచోటిలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలి

రాయచోటి, జూలై 03, (ఉదయం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రాయచోటిలో విశ్వనాథరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో, కడప రోడ్డులో జిల్లా కలెక్టర్, యస్ పి కార్యాలయాలు ఒకచోట, గాలివీడు రోడ్డులో కోర్టు సముదాయం మరోకచోట, రాజంపేట రోడ్డులో కొన్ని కార్యాలయాలు, పీలేరు రోడ్డులో ఆర్టీఒ కార్యాలయం, మరియు ఇతర జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు దూరదూరంగా ఉన్నాయి . పట్టణానికి నాలుగో వైపులా ఉన్న రోడ్లలో కొన్ని కొన్ని కార్యాలయాలు వ్యాపార సముదాయాలు హోటల్లు చిన్నచిన్న ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటితోపాటు భవన నిర్మాణ కార్మికులు ఇతర కూలీలు ఈ పనుల కోసం వెళ్లాలంటే ఆటోలకు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలు, కార్మికులు చిరు వ్యాపారులు ,ఉద్యోగులు, ప్రజలు నాలుగో వైపు వెళ్లాలంటే ఆటోలో ప్రయాణం చాలా భారంగా ఉందని దీనంగా చెబుతున్నారు. రాయచోటి బస్టాండ్ నుంచి కలెక్టరేట్ కు వెళ్లాలంటే ఆటోలో 50 రూపాయలు అడుగుతున్నారని తెలిపారు. దీంతో రాయచోటి బస్టాండ్ నుంచి నారాయణరెడ్డి పల్లె వరకు గాలివీడు మార్గంలోని మా మాధవరం వరకు రాజంపేట రోడ్డులోని సిబ్యాల వరకు కడప రోడ్డులోని పాలన్న గారి పల్లె వరకు ఆర్టీసీ టౌన్ సర్వీసులు నడిపితే అందరికీ అనుకూలంగా ఉంటుందని వివరించారు. ఉన్నప్రభుత్వకార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉందని ఆయన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని ఆర్టీసీ బస్టాండ్ నుండి రాయచోటి రింగ్ రోడ్డుపైన క్లాక్ వైస్, యాంటీ క్లాక్ వైస్, అలాగే



పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా గుట్టురట్టు?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా గుట్టురట్టు హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా గుట్టురట్టయింది. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా నడుస్తున్న ఈ దందాను ఈగల్ టీం గుర్తించింది. రెస్టారెంట్ యజమాని సూర్య.. ప్రముఖ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రసన్నకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డాక్టర్ ప్రసన్న ఇప్పటి వరకు 20 సార్లు డ్రగ్స్ కొన్నాడు. మరో 23 మంది వ్యాపారవేత్తలకు డ్రగ్స్ సప్లై చేయగా, వారందరిపై కేసులు నమోదు చేశారు.



# బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో
సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో




సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ.



# దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్కీన్ ఎంట్రీ- ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది.

# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం


వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్‌ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా



షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి.

# సిద్ధూ కొత్త సినిమా బదాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బదాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది.
రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బదాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్

మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా




పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,